

2లో

పోలేరమ్మ దేవస్థాన తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 05 బుధవారం సంపుటి : 29 సంచిక : 32

## ప్రతి కార్యకర్త కి అండగా ఉంటా - ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఫిబ్రవరి 04):

నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని, నియోజకవర్గం లోని ప్రజలంతా నా కుటుంబ సభ్యులు అని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు,వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ప్రజలతో ఆయన కలిశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైఎస్ఆర్ సిపి శ్రేణులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు ఆయా ప్రాంతాల ప్రజలు వివరించారు. నియోజకవర్గంలో తాము అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఇన్చార్జి రూపేనా సమస్యలు పడుతున్నట్లు వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో పరిస్థితులు తనకు అవగతమే అని ప్రతి ఒక్కరి సమస్యలు తనకు తెలుసని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మన కార్యకర్తలను ఏ మేర ఇబ్బందులకు గురి చేశారు అన్ని విషయాలు తనకు తెలుసు అన్నారు.ఈపాటికి నియోజకవర్గంలో జరుగుతున్న స్థితిగతులపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాయకుడనే వాడు పలువురికి ఆదర్శవంతంగా నిలవాలని అలాకాక తప్పిదాలు చేయండి మేము అండగా ఉంటాం అంటూ రేషన్ బియ్యంతో పాటు మట్టివరకు లాబీయింగ్ చేస్తున్న ఏకైక ప్రభుత్వంఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాత్రమే కనబడుతుంది అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏనాడు ఎవరూ చూడని అవినీతి అరాచక కార్యక్రమాలు కేవలం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాత్రమే కనబడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం కొందరు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలపై తమ ప్రతాపం చూపుతూ తప్పులు చేయాలని అందుకు ఇన్చార్జి తోడ్పాటు ఉంది అంటూ అధికారులను ఇబ్బందులకు గురి చేయడమే కాక వారి విషయాలలో సైతం వేలు పెడుతూ బాధ్యత కలిగిన అధికారులు సైతం భయాందోళనకు గురై సెలవులు పెట్టే పరిస్థితికి ఈ ఇంచార్జ్ చేపట్టారన్నారు.మేము చెప్పిన పనులు చేయకుంటే మీరు ఉద్యోగాలు చేయరంటూ ప్రత్యక్షంగా అధికారులను భయాందోళనలకుగురి చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇది మాత్రమే అన్నారు. గడిచిన తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలో అనేక అవకతవకలు జరిగాయని లాబీయింగ్ పేరిట 58 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించవలసిన అధికారులను సైతం బెదిరింపులకు గురిచేసిన ఘనత ప్రస్తుత ప్రభుత్వంలో ఇటువంటి వారికి మాత్రమే దక్కిందన్నారు. నాయకుడుఅనేవారు ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలవాలని కానీ అలా కాక మేము చెప్పిన వారికే పనులు చేయాలని ముఖ్యంగా వైఎస్సార్సీపీకి చెందిన ఏ ఒక్కరికి పనులు చేయవద్దు అంటూ ఆదేశాలు జారీచేసి భవిష్యత్తులో ఆ పార్టీ విలువను పోగొట్టుకున్న ఘనకార్యం వారికి మాత్రమే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఒకవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మేము ఏ ఒక్కరికి అన్యాయం చేయమని చెబుతూనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉపాధి హామీ పథకంలో దశాబ్దాల నుండి పనిచేస్తున్న వారిని తొలగించి వారి ఉసురు పోసుకున్న విషయాన్ని 2లో

## వెండి రథం పై విహరించిన
# చెన్నకేశవ స్వామి







- తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు
- ఎటువంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకున్న పోలీసులు
- కందుల,యక్కలి ద్వయాన్ని కీర్తించిన జనం

అగ్ని న్యూస్, మార్కాపురం (ఫిబ్రవరి 04):

రథసప్తమి వేడుకలు మార్కాపురం పట్టణంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అంతా తానే అయి ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం నేతృత్వంలో జరిగిన ఉత్సవాలు 2లో

## ఫ్రెండ్లీ పోలీసులు గా మెలుగుదాం

### - ఎస్పీ దామోదర్



5లో

## పోలేరమ్మ దేవస్థాన తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు (ఫిబ్రవరి 04): రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో పోలేరమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ మహోత్సవంలో గిద్దలూరు మాజీ శాసన సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే అన్నా ను సాదరంగా ఆహ్వానించి,దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నా రాంబాబు, అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో అన్నా తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కి అండగా ఉంటా - ఎమ్మెల్యే తాటిపర్తి

మొదటి పేజి తరువాయి

ఆయన మరిచారా అంటూ ఆయన ప్రశ్నించారు. మేము ఏ ఒక్కరికి అన్యాయం చేయము అంటూ అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వంలో సభ్యుడిగా ఉన్న డిప్యూటీ సీఎంకు క్రింది స్థాయిలో ఉపాధి హామీ పథకంలో బాధ్యులుగా ఉన్న వారి విషయం ఆయనకు తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు. నాయకుడు అనే వారు ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించే విధంగా రాజకీయం చేయాలని అలా కాక వారు చెప్పారునేను చేస్తానన్న రీతిలో నమ్ముకున్న ప్రజలను మోసం చేయడం రాజకీయ లక్షణం కాదన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న ఆయన శాఖలోని అనేక అవకతవకలు జరుగుతున్న విషయం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అధికారం చేపట్టకు ముందు మేము ప్రతికార చర్యలకు పాల్పడమంటూ ప్రగల్బాలు పలికిందనికానీ వారు అధికారం చేపట్టిన వెంటనే భవిష్యత్తులో ఇతర రాజకీయ పార్టీలకు గెలుపొందిన పార్టీలు చేయవలసిన విషయాన్ని ప్రజల సమక్షంలోనే తెలియజేశా రన్నారు. మేము ఎటువంటి తప్పులు చేయమంటూనే అధికారం చేపట్టిన వెంటనే ప్రతీకార చర్యలకు పాల్పడుతూ ఒకవైపు ప్రజలను మరోవైపు ప్రతిపక్ష పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి నూతన ఒరవడికి శ్రీకరం చుట్టిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా సూపర్ సిక్స్ లను మరిచి కేవలం మొక్కుబడిగాపింఛన్లు మంజూరు చేసామంటూనే మరోవైపు పెన్షన్లను తొలగించి ఇచ్చిన 29 హామీలను ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే కాక ప్రతి విషయాలను జగనన్న పై రుద్దుతూ మెప్పు పొందాలని కూటమి ప్రభుత్వం ప్రయోగాలు చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు ఏనాడో మరిచారన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి తాము ఎందుకు మద్దతు ఇచ్చామంటూ రోడ్లపైకి ఎక్కే పరిస్థితి త్వరలోనే ఉందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వమైన ప్రశ్నించే నాయకుడైన ఇచ్చిన హామీలను అమలు చేయాలనిలేని పక్షంలో తాము తప్పులు చేశామంటూ ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నామంటూ బహిరంగంగా ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రజలంతా నమ్మి ఓట్లు వేసిన వారు రోడ్డెక్కే పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రతి అరాచక కార్యక్రమాన్ని ఎండగడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## వెండి రథం పై విహరించిన చెన్నకేశవ స్వామి

మొదటి పేజి తరువాయి

అంగరంగ వైభవంగా జరిగాయి. రాత్రి ఏడు గంటల సమయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు రజిత రథం పై పురవీధులలో విహరించారు. స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో మాడ వీధులు కిక్కిరిసి పోయాయి. మహిళలు, చిన్నారులు, యువకులు ఉత్సాహంగా రథోత్సవం లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ఉత్సవమూర్తులను నయనానందకరంగా అలంకరించారు. విద్యుద్దీపాల వెలుగుల్లో వెండి రథం జిగేల్ అనిపించింది. రథం పై ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం,ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి లు
నిల్చొని రథాన్ని ముందుకు సాగించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, కందుల రామిరెడ్డి,తాళ్ళపల్లి సత్యానారాయణ,నాలి కొండయ్య యాదవ్, మొద్దు వెంకటరెడ్డి, ఆలంపల్లి శ్రీనివాసులు, రథోత్సవం కమిటీ సభ్యులు,తదితరులు రథోత్సవాన్ని పర్యవేక్షించారు. ఉభయ దాతలు గా
మోదాల వెంకట రామయ్య వ్యవహరించారు.ఎస్పీ దామోదర్ సూచనల మేరకు డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సీఐ సుబ్బారావు పర్యవేక్షణలో ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్, అంకమ్మరావు,ఇతర ఎస్ఐ లు, పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. దీంతో రథోత్సవం వీనుల విందుగా, కన్నుల పండువగా జరిగింది.మునిసిపల్, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో పోలీసులు, దేవాదాయ శాఖ అధికారులు రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

### భక్తులకు అల్పాహార వితరణ...

రజిత రథోత్సవం వీనుల విందుగా చూసేందుకు వచ్చిన అశేష భక్త జనానికి ఎస్పివికె (రీడింగ్ రూం) నిలయం ఆధ్వర్యంలో ఉప్మా వితరణ చేశారు. దోర్నాల బస్టాండ్ వద్ద గుంటక సుబ్బారెడ్డి, అన్నా రాము, పదవతరగతి బ్యాచ్ కి చెందిన వారు ప్రసాద వితరణ చేశారు. క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వేళ పట్టణం లోని పలు ప్రాంతాల్లో భక్త జనానికి భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఫిబ్రవరి 04): ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ను, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.సాధారణ విధులలో భాగంగా మంగళవారం ఎస్పీ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ దామోదర్ ని, శాసనసభ్యులు ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినందించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల విషయమై ఆయనకు వివరించారు. న్యాయబద్ధంగా బాధ్యతలు చేపట్టేలా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీని కోరారు.. గడిచిన కొద్ది నెలలుగా నియోజకవర్గంలో నెలకొన్న స్థితిగతులను ఆయన వివరించారు. చట్టరీత్యా చర్యలు చేపట్టేలా పోలీసు వర్గాలు నిబంధనలకు అనుగుణంగా నడుచుకునేలా తగిన ఆదేశాలను జారీ చేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎస్పీని కోరారు. ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు ఎస్పీ ని కలిసిన వారిలో ఉన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఫిబ్రవరి4): జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను, ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం రోడ్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ బి అమర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు లు హాజరై రోడ్డు భద్రత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే గోల్డెన్ అవర్ ప్రాధాన్యతను, హెల్మెట్ ధారణ వల్ల రోడ్డు ప్రమాద తీవ్రతను ఎలా తగ్గించవచ్చునో ఆర్టీవో బి.అమర్ నాయక్ వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తల్లిదండ్రులకు, పెద్దలకు కరపత్రాలు చూపడం ద్వారా చైతన్యం చేయవచ్చని ఆదిశగా విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. కోటేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు పిసి వెంకటేశ్వర్లు, ప్రసన్న దేవి, సంజీవరావు , శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

## సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన చెన్నకేశవ స్వామి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 04) : శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు రథసప్తమి వేడుకలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ డిఎస్పీ నాగరాజు,జనసేన నాయకులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు. సూర్యప్రభ వాహన ఉభయదారులుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బుక్ షాప్ యజమాని బచ్చు రాంప్రసాద్, ఆయన సోదరులు వ్యవహరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామి వారిని నయనానందకరంగా అలంకరించారు. ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. మార్కాపురం సిఐ సుబ్బారావు నేతృత్వంలో ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్, అంకమ్మరావు లు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఎరువుల కొట్ల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 04): రథసప్తమి సందర్భంగా మార్కాపురం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు పలువురు దాతలు ఫలహారాలు ఏర్పాటు చేశారు. దోర్నాల బస్టాండ్ వద్ద ఎరువుల షాపుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన అల్పాహార వితరణ ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ,ఎరువుల షాపుల అసోసియేషన్ ప్రతినిధులు వీరా రావు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేష వాహనంపై విహరించిన దేవదేవుడు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 04) : పట్టణంలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రెండో వాహనం చిన్న శేష వాహనంపై లక్ష్మీ చెన్నకేశవ స్వామి చిద్విలాసుడై పురవీధులలో విహరించారు. ఉభయ దారులుగా గొంట్ల రాంబాబు, గొంట్ల శ్రీనివాస్ కుటుంబీకులు వ్యవహరించారు. ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, వక్కలగడ్డ మల్లికార్జున, ఆలంపల్లి శ్రీనివాసులు,జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నాయకులు కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ని విశేషంగా అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




## తర్లుపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ దామోదర్

**- నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఫిబ్రవరి 04): తర్లుపాడు పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ లోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జనరల్ డైరీ, రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, క్రైమ్ మ్యాప్ ను పరిశీలించారు. పోలీసు స్టేషన్ లకు సంబంధించిన ఫైళ్లను పలు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ,దొంగతనాల కట్టడి, మిస్సింగ్ కేసులు ఛేదన, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు,వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు అక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు సాంకేతికను అందిపుచ్చు కోవాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీసు ప్రతిష్టను పెంచే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.సైబర్ నేరాలు, ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటిషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని,బాధలో వచ్చిన వారికి భరోసా కల్పించాలన్నారు.జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది ఉన్నారు.

## రధసప్తమి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ దామోదర్







అగ్ని న్యూస్,మార్కాపురం (ఫిబ్రవరి 04): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం రధసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరిశీలించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయములో మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న రధసప్తమి మహోత్సవంలో భాగంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు దేవాలయం ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, రధసప్తమి వద్ద భద్రతా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులతో ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు తెలియచేశారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసినారు.జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదు బాబు, రూరల్ ఎస్సై అంకమరావు, ఎస్ఐ డా.రాజమోహన్ రావు, ట్రాఫిక్ ఎస్సై అహరోను, సిబ్బంది ఉన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**- పెద్దారవీడు, దోర్నాల స్టేషన్ ల పరిశీలన**



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఫిబ్రవరి 04): పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్ లను మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణని,గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత పోలీస్ క్వార్టర్స్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్ ను, జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యాదు దారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు.మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడత కలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించా లన్నారు.స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, ఇతర సైబర్ నేరాలపై విస్తృత అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజాఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాఇరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వై.పాలెం సిఐ ప్రభాకర్ రావు, పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్, దోర్నాల ఎస్సై మహేష్, సిబ్బంది ఉన్నారు.



# గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ యాదవులకు కేటాయించాలి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఫిబ్రవరి 04): మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓబి లిబోయిన వెంకటయ్య కు కేటాయించాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మంగళవారం నిర్వహించిన సభ లో తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాచర్లలో నిర్వహించిన ఒక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటు బ్యాంకు ఉన్న యాదవ సామాజిక వర్గానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యేని , జిల్లా మంత్రిని కోరారు. మార్కెట్ యార్డ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖుల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ చివరి నిమిషంలో సామాజిక వర్గ మార్పు జరిగినది. ఈసారి తప్పకుండా యాదవ సామాజిక వర్గానికి చెందిన పశుసంవర్ధక శాఖలో సీనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వెంకటయ్య కు కేటాయించాలని కోరారు. వీరికి వ్యవసాయం, పశువుల పోషణ మీద పూర్తి అవగాహన ఉంది. నియోజకవర్గ ప్రజలందరినీ కలుపుకొని ముందు తీసుకువెళ్లే తత్వం ఉన్న వ్యక్తి. ఈ పదవిని వెంకటయ్యకు ఇవ్వాల్సిందిగా ఈ సభలో పాల్గొన్న యాదవ ప్రముఖులు తీర్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఓ. వెంకటయ్య యాదవ్, గద్దం పోలురాజు యాదవ్, సాయన్న యాదవ్, వినోద్ యాదవ్, జంగాల బాలయ్య యాదవ్,ఉమా మహేశ్వరరావు యాదవ్, బొంత శ్రీనివాసులు యాదవ్, కడియం శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

# నాయీ బ్రాహ్మణ సేవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఫిబ్రవరి 04): నాయీ బ్రాహ్మణ సేవ సంఘం నూతన కమిటీ కార్య వర్గం మంగళవారం అయ్యప్ప స్వామి గుడి నందు ఎన్నికోబడిన ది.గౌరవ అధ్యక్షులు గా దర్శిగుంట్ల సత్యనారాయణ,లింగాల పెద్ద చెన్నయ్య,అధ్యక్షులుగా పాలూరి గురుమూర్తి, ఉపాధ్యక్షులు గా ముటుకూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గాజులపల్లి పెద్ద పాలంకయ్య,జాయింట్ కార్యదర్శి గా లింగాల చిన్న చెన్నయ్య, కోశాధికారిగా గుడిబండ్ల శ్రీనివాసరావు,జాయింట్ ట్రెజరీగా పాలూరి వెంకటనారాయన,కార్యవర్గ సభ్యులుగా లింగాలవెంకట చెన్నయ్యలనుఎన్నుకున్నారు.

# ఫ్రెండ్లీ పోలీసులు గా మెలుగుదాం

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఫిబ్రవరి 04): పోలీసులంటే ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఫ్రెండ్లీ పోలీసులు గా వారి సమస్యలను పరిష్కరిద్దామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ను ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను ఆయన పరిశీలించారు. గత కొద్ది కాలంగా నమోదు అయిన కేసుల వివరాలు, వాటి పరిష్కార వివరాలను పరిశీలించి, రికార్డుల ను తనిఖీ చేశారు. నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు.ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని సత్వరమే వాటి పరిష్కార మార్గానికి పోలీసులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి సిబ్బంది చర్యలు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ప్రత్యక్ష పరిశీలన చేస్తూ పోలీసింగ్ చేపడుతూ నేరాలన కట్టడి చేయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అలాగే ప్రస్తుతం జిల్లాలో సైబర్ నేరాలు అధికమయ్యాయని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అయిన మన పైనే ఉందన్నారు. సైబర్ నేరాల అడ్డుకట్ట కు ప్రజలకు అవగాహన కల్పించడమే అసలైన అస్త్రం అని ఆయన తెలిపారు.జిల్లాలోపోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచనలు అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను, గదులను, రిసెప్షన్ కౌంటర్,స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్ ను, జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారుల తో చర్చించారు. వారికి తగు సూచనలు అందజేశారు. ఎర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే ఫిర్యాదు దారులకు పరిష్కారం అందించాలని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగాఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మహిళలు,చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదుల కు ప్రముఖ ప్రాధాన్యత కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, పోలీసులకు మచ్చ తెచ్చే విధంగా ఏ ఒక్కరు ప్రవర్తించ కూడదని ఆయనహెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత పెట్రోలింగ్ వ్యవస్థ పైననే ఉందన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వివరాలపై ఆరాతీశారు. మహిళల రక్షణకు స్థానిక సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలు తీసుకోవలసిన ప్రత్యేక చర్యలపై సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాలు నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడత కలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని,వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు.స్కూల్స్, కళాశాల విద్యార్థిని లకు గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు, ఇతర సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని,వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, వై.పాలెం సిఐ ప్రభాకర్ రావు, ఎర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య , సిబ్బంది ఉన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామి గుడిలో పూజలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఫిబ్రవరి 04): మెట్టు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో రథ సప్తమి సందర్భంగా మండలం లోని దేవరాజు గట్టు కొండ పైన వేంచేసి యున్న శ్రీ సూర్యనారాయణ స్వామి గుడిలో పూజలు, భజనలు, మధ్యాహ్నం భోజనాలు, కోలాటం ఒంటి సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదం లు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మెట్టు లక్ష్మి శ్రీనివాస రెడ్డి, ఎంపీటీసీ దండా వెంకట రమణమ్మ, వెంకటేశ్వర రెడ్డి, వార్డ్ మెంబర్ ఆనెకాళ్ళ దుర్గ శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఫిబ్రవరి4):మండల ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు మంగళవారం అకస్మిక తనిఖీ చేశారు. మండలంలో బీసీ కార్పొరేషన్ లోన్ల పై ఎన్ని అప్లికేషన్లు వచ్చాయో వాటి స్థితి గతులను పంచాయతీ కార్యదర్శులు తో సమావేశం నిర్వహించి విచారించారు. ఇటీవల విడుదలైన పలురకాల బీసీ లోన్లపై ఎంపీడీవో జాన్ సుందరం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని బీ.చెర్లో పల్లె గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేల గురించి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడే నిర్వహిస్తున్న ఆధార్ శిబిరాన్ని పరిశీలించి, సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి నీ ఆదేశించారు. జడ్పీ సీఈవో వెంట ఎంపీడీవో జాన్ సుందరం, ఈవోఆర్డీ కే జి ఎస్. రాజు ఉన్నారు.



# వీరబద్రపురం బోయలపల్లి లో పొలం పిలుస్తుంది




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఫిబ్రవరి4): మండలంలోని వీరబద్రపురం,బోయలపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె .వి. శేషారెడ్డి మాట్లాడుతూ రబీ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని, ఖరీఫ్ లో కంది పంట సాగు చేసిన ప్రతి ఒక్కరు రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గరకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియజేసారు.అలాగే ఉద్యానశాఖ అధికారి .పి ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప లో చేపట్టవలసిన యాజమాన్య పద్దతులు గురించి తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగు చేస్తున్నమిరప పంటలను పరిశీలించి ,రైతులు ఉపయోగిస్తున్న కషాయాలు గురించి అడిగి తెలుసుకొని, అధికారుల అద్వర్యంలో ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది వేపాకుల కషాయం తయారీ విదానం, ఉపయోగాలను రైతులకు వివరించటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ధనేశ్వర్ నాయక్, ఆర్ ఎస్ కే సిబ్బంది రమేష్,అంజి నాయక్ , ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొనారు.

# బొందలపాడు, మాల్యవంతునిపాడు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం(ఫిబ్రవరి 04):మంగళవారం మండలంలోని బొందలపాడు, మాల్యవంతుని పాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి ఆయన మిరప పంటను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం కోతల సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నపుడే కాయ నాణ్యత బాగుండి, రంగు ఆకర్షణీయంగా ఉండి మంచి ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అందులో ముఖ్యంగా కోతకు 20 రోజుల ముందుగా మందులు స్ప్రే చేయరాదని,దాని వల్ల మందుల అవశేషాలు ఉండవని తెలిపారు. బాగా రంగు ఉండి, పక్వానికి వచ్చిన కాయలను కోయాలని తెలిపారు. దీనివలన మిరపకు మంచి ధర లభిస్తుందని తెలిపారు. తదుపరి బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల్యవంతుని పాడు, బొందలపాడు రైతుసేవాకేంద్రాల సిబ్బంది నాగవేణి,రమణి ఆ గ్రామాల యొక్క రైతులు పాల్గొన్నారు.




మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

RK అగ్ని న్యూస్ The Power Of Truth





# అల్లినగరం.. బ్రాహ్మణ పల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

అగ్ని న్యూస్,కొమరోలు (ఫిబ్రవరి 04): మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో మండలం లోని అల్లినగరం ,బ్రాహ్మణ పల్లి గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి,దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసులు బాటును కల్పించనున్నారు.

అర్హులు: భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు.

నమోదు చేసేందుకు కావలసినవి :రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, మొబైల్ నంబర్.

ప్రయోజనాలు:

అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా,పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాంయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు.కావున రైతులు గ్రామ స్థాయి లో రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి నమోదు చేసుకోవాలని సూచించారు.

గ్రామ సభ అనంతరం మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించి చీడ పీడలు మరియు వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.శిరీష, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ, ప్రకృతి వ్యవసాయం ఐ.సి.ఆర్.పి. కె. లక్ష్మయ్య రైతులు పాల్గొన్నారు.

# మేము అడిగేది న్యాయమే కదా సార్?



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఫిబ్రవరి 04): ఇటీవల కాలంలో పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామంలో ఎస్సీ పాలెం నికి చెందిన కొండ అశోక్ మీద దాడి జరిగి వారం రోజులైనా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధ్యతుడి తల్లిదండ్రులు ప్రకాశం జిల్లా ఎస్పీ దగ్గర మొరపెట్టుకున్నారు.. మంగళవారం సాధారణ తనిఖీల్లో భాగంగా యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన ఎస్పీ ని మానేపల్లి పాలెం వాసులు కలిసి మేము అడిగేది న్యాయమే కదా సార్ అని జరిగిన విషయాన్ని ఆయనకు తెలియజేశారు..సానుకూలంగా స్పందించిన ఎస్పీ జరిగిన సంఘటన పై విచారణ జరిపి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకొని తగిన న్యాయంచేస్తామని వారికి హామీ ఇచ్చారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)